ప్రకాశం జిల్లా తేది:22.07.2024

సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారు.

నేర నియంత్రణ, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలి. పోలీస్ స్టేషన్ లకు వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించి, సమస్య తక్షణ పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ ను ఎస్పీ గారు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. మొదటగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వివిధ కేసులకు సంబంధించిన వాహనాలను పరిశీలించి, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, అసాంఘిక కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో లా & ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలపై కట్టడికి పటిష్ట చర్యలు తీసుకోవాలని, రికార్డుల నిర్వహణ విషయంలో, విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా సిబ్బంది విధులు నిర్వర్తించాలని, విజిబుల్ పోలీసింగ్ విధిగా నిర్వహించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో రాజీపడవద్దని తెలియచేసినారు.

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, వారి యొక్క సమస్య తెలుసుకొని వెంటనే విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.


RECEPTION


LOCK UP
COURT DESK


WRITER


PRAKASAM POLICE
POLICE